పత్రికా ప్రకటన

విజయవాడ తేది: 8.1.2021

కులాలు, మతాలు కాదు పేదరికమే అర్హతగా, లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న ప్రభుత్వాన్ని ఇబ్బందికి గురిచేసేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక పట్టాణభివృద్ధి శాఖ మంత్రి బొత్ససత్యనారాయణ తెలిపారు.

స్థానిక రైతు శిక్షణ కేంద్రం సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, హోం మంత్రి మేకతోటి సుచరిత, దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, హిందు, ముస్లీం, క్రైస్తవ మత పెద్దలతో కలసి విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్ససత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో మత విద్వేషాలు రేపి చిచ్చులేపలన్న కాంక్షతో దేవాలయలపై దాడులు చేస్తున్నారన్నారు. ఆ దాడులు చేస్తున్న విద్రోహుల బండారాన్ని ప్రజలే బయట పెట్టాలన్నారు. పోలీస్ శాఖ దోషులను శిక్షించేందుకు ముందడుగు వేస్తుందని, త్వరలోనే కుట్రదారులను బయట పెడతామన్నారు. 12 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి విజయనగరంజిల్లాలకు వస్తున్నరని, ఆ అంశాన్ని పక్కదారి పట్టిచేందుకు విద్రోహులు రామతీర్థం ఘటనకు పన్నాగం పన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేదప్రజలకు అందిస్తోందన్నారు. మతవిద్వేషాలు కలగకుండా మత సామరస్యాన్ని కాపాడుతూ మత సామరస్యాన్ని పెంపొందించే దిశల్లో ముందడుగు వెయ్యవలసి ఉందన్నారు. ఏ కులం, ఏ మతం మనుషులకు చేటు తీసుకు రావన్నారు. ఏ రాజకీయ పార్టీ, ఏ వర్గం మత విద్వేషాలు సృష్టించే విధంగా వ్యవహరించవద్దని ప్రభుత్వం తరుపున, ప్రజల తరుపున మనవి చేస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మత సామరస్యన్ని పెంపొందించే దిశల్లో అన్ని మతాల సమన్వయంతో కృషి చేసేందుకు జనవరి 7వ తేదిన జివోయంఎస్ నెంబరు 6 ను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రజలకు స్పష్టమైన ప్రభుత్వ విధనాలను తెలియజేసేందుకు అడుగులు వేస్తున్నమన్నారు. ఆంధ్రప్రదేశాల్లో మత రాజకీయాలకు తావు ఉండదని మత రాజకీయాలు మానండీ అని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సర్వ మత పెద్దలతో చర్చించి రాష్ట్ర ప్రజలలో మత సామరస్యాన్ని పెంపొందించే సర్వ మత పెద్దల ఏకాఅభిప్రాయ ప్రకటనచేస్తున్నట్లు మంత్రి బొత్ససత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం ఆ ప్రకటనలను చదివి వినిపించారు.

ఈ విలేకర్ల సమావేశంలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ మనందరం మత విశ్వాసలను కాపాడి సోదర భావంతో మెలుగుదమని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను స్వాగతిస్తున్నామన్నారు.

సైయ్యద్ అహ్మద్ పీర్ షహమీరి మాట్లాడుతూ రాష్ట్రంలో అల్లరి మూకలు మీడియా ద్వారా విద్వేషాలు సృష్టించాలని చూస్తున్నారని తెలుసుకున్నామన్నారు. అన్ని కులాలు, మతాలు, ప్రేమ, అభిమానంతో మెలిగే దేశం భారతదేశం అన్నారు. ఈ దేశంలో ఈ రాష్ట్రంలో పుట్టడం నా అదృష్టం అన్నారు. భారతీయ సంస్కృతి పుష్పగుచ్ఛంలా విభిన్న మతాల కులాల సమహరంగా ప్రతిబంభిస్తోందని పేర్కొన్నారు.

రెవ. సిహెచ్ మోడరేట్ మాట్లాడుతూ మత మతం మధ్య కులం కులం మధ్య విద్వేషాలు పేరగడానికి ఎవ్వరు ఒప్పకోరన్నారు. అటువంటి చర్యలు స్వార్థ పరుల పనేనని అన్నారు. రాష్ట్రంలో మంచి పరిపాలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరు మత సామరస్యాన్ని పెంపొందించే దిశల్లో కలసి అడుగులు వేద్దాం అని పేర్కొన్నారు.

.................................................................................................................................

సహాయ సంచాలకులు రాష్ట్ర సమాచార కేంద్రం విజయవాడ వారిచే జారీ చేయడమైనది.